News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :75 | ఖమ్మం | శుక్రవారం, మే 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మరో 2 ఏళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేస్తం



- ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్కు రూ. 260 కోట్ల మంజూరు
- 2026 నాటికి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మరో రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కంప్లీట్ చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం (మే 1) ఉత్తమ్ కుమార్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరమని.. మృతుల కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. టన్నెల్‌లో ఇంకా దొరకని

వివరాలు 2లో..




# రాష్ట్రం నడిపేందుకు.. ప్రతి నెలా రూ. 22 వేల 500 కోట్లు కావాలె

- వస్తున్నది రూ. 18,500 కోట్లే.. లోటు పూడ్చుడు కష్టమైతుంది
- కేసీఆర్ చేసిన అప్పు వడ్డీలకు రూ. 16 వేల కోట్ల అప్పు తెచ్చినం
- ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పోతే కష్టమైది.. అర్థం చేసుకోవాలె
- ఈ ప్రభుత్వం మీది.. మీరిస్తేనే నాకు కుర్చీ వచ్చింది.. ఎట్ల చేయాల్నో మీరే చెప్పండి
- మీరెక్కడికి రమ్మంటే అక్కడికి వస్త.. కూసోని మాట్లాడుకుందాం
- కార్మిక దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కేసీఆర్ కడుపునిండా విషం

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని అన్నారు. ఆర్థిక ఉగ్రవాదం కారణంగా పేదవాడు మరింత నిరుపేదగా మారాడని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి పేపర్లు, టీవీలు, ఫాంహౌస్ లు వచ్చాయని అన్నారు. ఇప్పుడు దిగిపోగానే... వచ్చి నాకు ఇవ్వండి నేను సక్క దిద్దుతా..? అని మాట్లాడుతున్నారని అన్నారు. గత పదేండ్లలో ఎవరైనా కష్టమున్నోళ్లు బయటికొచ్చి చెప్పుకునే అవకాశమే ఇవ్వలేదని అన్నారు.

హైదరాబాద్: పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఖజానా అంతా లూటీ చేసినా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ తరుణంలో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పోతే ప్రజలు ఇబ్బంది పడతారని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఆనారోగ్యంతో కొట్టుమిట్టాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో కొంత వెసులుబాటు అవసరమని అన్నారు. ఇవాళ రవీంద్ర భారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సీఎం మాట్లాడారు. ఖజానాలో కాసుల్లేకున్నా ఒక్క పథకం కూడా ఆపలేదని, కల్యాణ లక్ష్మి,

వివరాలు 2లో..

## కిషన్ రెడ్డి ఏం మాట్లాడిన పట్టించుకోరు



హైదరాబాద్: కులగణనకి దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హీరో లని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ప్రధాని మోడీ నిర్ణయం హర్షణీయమని కానీ క్రెడిట్ మాత్రం రాహుల్ దే అని అన్నారు. కులగణనపై కిషన్రెడ్డి ఏం మాట్లాడినా ప్రజలు పట్టించుకో రన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మా ట్లాడుతూ.. రాహుల్ గాంధీ కి వచ్చిన ఐడియా మోడీ కి

వివరాలు 2లో..

## కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ కన్నుమూత



జైపూర్: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ (79) కన్నుమూశారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం (మే 1) ఆమె తుది శ్వాస విడిచారు. కాగా, 2025, మార్చి 31న ఉదయపూర్‌లోని తన ఇంట్లో పూజ

వివరాలు 2లో..

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు.. ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు

- గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 12.6 శాతం వృద్ధి నమోదు
- దేశీయ లావాదేవీల ద్వారా రూ. 1.9 లక్షల కోట్లు వసూలు
- దిగుమతుల ద్వారా రూ. 46,913 కోట్ల ఆదాయం
- జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక నెలవారీ వసూలు





దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు

వివరాలు 2లో..

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

- ఉగ్రవాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక
- పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య
- ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ
- దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం
- ఉగ్రవాదానికి పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదని పునరుద్ఘాటన

వివరాలు 2లో..



## చేసిన పెళ్ళికి.. మళ్ళీ పెళ్లి అన్నటుగా

- అమరావతి శంకుస్థాపన, ఉర్సా భూ కేటాయింపై శ్యామల ఫైర్
- ఏపీలో స్కీములు లేవు, స్కాములే అంటూ విమర్శలు
- ఉర్సా భూ కేటాయింపుపై తీవ్ర ఆరోపణలు
- రూ.3000 కోట్ల భూమి రూ.99 పైసలకేనా? అంటూ ప్రశ్న
- దీనికి కర్త, కర్మ, క్రియ అన్నీ నారా లోకేశ్ అంటూ ఆరోపణ

వివరాలు 2లో..




## గొర్రెల స్కీమ్ కేసులో కాంట్రాక్టర్ అరెస్ట్

- మొయినొద్దీన్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- కేసు నమోదు కావడంతో దుబాయ్‌కి పరార్
- హైదరాబాద్‌కు రాగానే ఇమ్మిగ్రేషన్ సహకారంతో అరెస్ట్



గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో జరిగిన గొర్రెల స్కీమ్ స్కామ్ కేసులో మళ్లీ కదలిక వచ్చింది. ఈ కేసులో గత ఏడాదిన్నర కాలంగా తప్పించుకు తిరుగుతున్న కాంట్రాక్టర్ ఖాజా మొయినొద్దీన్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్?కు వచ్చిన మొయినొద్దీన్ ను గురువారం రాత్రి కోకాపేట్ మూవీ టవర్ లో అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ లోని ఏసీబీ హెడ్ క్వార్టర్స్ కు తరలించారు. గొర్రెల స్కీమ్‌లో రూ. 700 కోట్ల అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

- ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఆహ్వానం
- జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు
- ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

వివరాలు 2లో..



## అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం



- ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం
- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య
- అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు

మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో

వివరాలు 2లో..

## నష్టపోయిన 630 మంది రైతులకు వైసీపీ తరఫున రూ. 1.30 కోట్ల పరిహారాన్ని అందిస్తున్నాం

- అరటి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమయిందన్న అవినాశ్
- నష్టపోయిన రైతులను జగన్ పరామర్శించారన్న వైసీపీ ఎంపీ
- పులివెందుల మెడికల్ కాలేజీ సీట్లు వద్దని ప్రభుత్వం తిప్పి పంపిందని విమర్శ

అకాల వర్షాలు, వడగళ్ల వానతో నష్టపోయిన కడప జిల్లా అరటి రైతులను ఆదుకోవడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శించారు. పులివెందులలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..



# రాష్ట్రం నడిపేందుకు.. ప్రతి నెలా రూ. 22 వేల 500 కోట్లు కావాలె

- మొదటి పేజి తరువాయి
షాదీ ముబారక్, రైతు భరోసా అన్ని పథకాలు అమలు చేస్తున్నా.. శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవని, మంత్రాలకు చింతకాయలు రాలవనే విషయం కేసీఆర్ గ్రహించాలని సీఎం అన్నారు. కపట నాటక సూత్రధారి మళ్లీ బయల్దేరిండని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి పంపిన పిల్లలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అన్నారు. ఆయన గతంలో చెప్పినట్టు దళితుడిని ముఖ్యమంత్రిని చేయలేదని, కనీసం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగానైనా అవకాశం ఇవ్వాలని సీఎం అన్నారు.

**ఆర్థిక విధ్వంసం జరిగింది.. పత్యం పాటిద్దాం**

కేసీఆర్ చేసిన నిర్వాకానికి ఆర్థిక విధ్వంసం జరిగిందని సీఎం అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని, పత్యం పాటించాల్సిన ఈ సమయంలో సమ్మెలకు వెళ్లడం భావ్యం కాదని రిక్వెస్ట్ చేశారు. కార్మికులు కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో 22,500 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని రాష్ట్రానికి వచ్చేది 18,500 కోట్ల రూపాయలేనని, వాటిని ఎలా సర్దాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుకు వడ్డీలు కట్టేందుకే 16 వేల కోట్ల అప్పులు తెచ్చామని సీఎం చెప్పారు. ఈ 15 నెలల నుంచి తనతోపాటు, తన సహచర మంత్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం చెప్పారు. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దని, వాళ విషపు చూపుల్లో చిక్కుకోవద్దని అన్నారు.

**గిగ్ వర్కర్స్ పాలసీ దేశానికి రోల్ మోడల్**

త్వరలోనే గిగ్ వర్కర్ల పాలసీని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఈ పాలసీ దేశానికే రోల్ మోడల్ గా నిలువబోందని అన్నారు. వాళ్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేయబోతున్నామని అన్నారు. గల్ఫ్ లో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. వారి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెల్లిస్తోందని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం చెప్పారు.

**సమ్మె వద్దు**

'ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి.. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ఒకసారి ఆలోచించండి.

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు.. ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు

- మొదటి పేజి తరువాయి
స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి.

ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 10.7 శాతం అధికం. అదేవిధంగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది. ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.

దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జులై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో
తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి.అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం.

## అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి
రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు.రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే
లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

## నష్టపోయిన 630 మంది రైతులకు వైసీపీ తరపున రూ. 1.30 కోట్ల పరిహారాన్ని అందిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి
మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బాధితులకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదని ఆరోపించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లింగాల మండలంలో ఉద్యాన పంటలు, ముఖ్యంగా అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అవినాశ్ రెడ్డి గుర్తుచేశారు. నష్టపోయిన రైతులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించి, పార్టీ తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీ మేరకు, నష్టపోయిన 630 మంది రైతులకు పార్టీ తరపున హెక్టారుకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు జగన్ ఆమోదం తెలిపారని వెల్లడించారు. మొత్తం రూ. 1.30 కోట్ల విలువైన పరిహారాన్ని త్వరలోనే డీడీల రూపంలో ఆయా గ్రామాల పార్టీ నాయకుల ద్వారా రైతులకు అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, తన బాధ్యతను గుర్తించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గత వైసీపీ ప్రభుత్వం రూ. 26 కోట్లతో అరటి రైతుల కోసం నిర్మించిన కోల్డ్ స్టోరేజ్‌ను ప్రస్తుత కూటమి ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమైందని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. దీనివల్ల ధరల స్థిరీకరణకు అవకాశం లేకుండా పోయిందని, ఫలితంగా అరటి ధరలు పడిపోయి రైతులు నష్టపోతున్నారని అన్నారు. పులివెందుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు.పులివెందుల మెడికల్ కాలేజీ విషయంలో ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వం కళాశాలను నిర్మించి 50 సీట్లు సాధిస్తే, వాటిని వద్దని ప్రస్తుత ప్రభుత్వం తిప్పి పంపిందని ఆరోపించారు. కళాశాలకు వైఎస్సార్ పేరును తొలగించడం ద్వారా ప్రభుత్వం తృప్తి చెందుతోందని, కానీ ప్రజల హృదయాల్లోంచి ఆయన స్థానాన్ని చెరపలేరని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణా పెరిగిపోయిందని, గత ప్రభుత్వం మద్యపాన నియంత్రణకు చర్యలు తీసుకుంటే, ప్రస్తుత ప్రభుత్వం వీధికి ఒక మద్యం దుకాణం తెరుస్తోందని ఆరోపించారు.

## అమెరికా జాతీయ భద్రతా సలహాదారుపై వేటు.. కారణమిదే!

అమెరికా జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) మైక్ వాల్జ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. ఆయన స్థానంలో తాత్కాలిక జాతీయ భద్రతా సలహాదారుగా విదేశాంగశాఖ మంత్రి రుబియోను నియమిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. వాల్జ్‌ను ఐక్యరాజ్య సమితి రాయబారిగా నియమించారు. యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై దాడులకు సంబంధించిన సమాచారం ముందుగానే సిగ్నల్ యాప్ చాట్ ద్వారా ఓ పాత్రికేయుడికి చేరింది. తాను అధికారులతో క్రియేట్ చేసిన గ్రూపులో వాల్జ్ పొరపాటున ఆ పాత్రికేయుడిని చేర్చడం ద్వారా ఇది జరిగింది. దీనికి తనదే బాధ్యత అని వాల్జ్ ప్రకటించారు. దాంతో ఆయనను ఎన్ఎస్ఏ పదవి నుంచి ట్రంప్ తొలగించారు.

## అటారీ-వాఘా సరిహద్దు పూర్తిగా మూసివేత

%భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అటారీ-వాఘా సరిహద్దును తాజాగా పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు ఈ బోర్డర్ గుండా జనం రెండు దేశాలకు ప్రయాణించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో దాయాది దేశంపై కఠిన ఆంక్షలకు దిగిన భారత్... మన దగ్గర ఉన్న పాకిస్థానీలను వారి దేశానికి వెళ్లగొట్టింది. ఇందు కోసం వివిధ వీసాదారులకు విధించిన గడువు ఏప్రిల్ 30తో ముగిసింది. ఈ క్రమంలోనే అటారీ-వాఘా సరిహద్దును తాజాగా పూర్తిగా క్లోజ్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అటారీ-వాఘా సరిహద్దు ప్రస్తుతం పూర్తిగా మూసివేశారు. ఇరుదేశాల ప్రజలు రాకపోకలు సాగించే వీలులేదు అని సంబంధిత అధికారులు తెలిపారు. భారత్‌లో ఉన్న 125 మంది పాక్ పౌరులు బుధవారం స్వదేశానికి వెళ్లిపోయారు. దీంతో గడిచిన ఏడు రోజుల్లో భారత్‌ను వీడిన పాకిస్థానీల సంఖ్య 911కు చేరినట్లు తెలుస్తోంది. మరోవైపు పాక్‌లో ఉన్న 15 మంది ఇండియన్స్ బుధవారం సరిహద్దు దాటి స్వదేశానికి చేరుకున్నట్లు సమాచారం. ఇక, ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్‌లో పాశవిక దాడి తర్వాత పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. భారత్‌ను వీడి వెళ్లే 12 కేటగిరీల వీసాలు కలిగి ఉన్న ప్రజలకు డెడ్‌లైన్‌ను ఏప్రిల్ 27 వరకు పెట్టారు. అలాగే మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు.

## కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ కన్నుమూత

- మొదటి పేజి తరువాయి
చేస్తుండగా మంటలు అంటుకుని గిరిజా వ్యాస్ గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఉదయపూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు తరలించారు. అహ్మదాబాద్?లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె చనిపోయారు. గిరిజా వ్యాస్ కాంగ్రెస్ కీలక నాయకురాలు. 1991లోఆమె ఉదయపూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఆమె కూడా పనిచేశారు. ఆమె రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు. రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, జాతీయ మహిళా కమిషన్ (%చీజఔ%) చైర్‌పర్సన్‌గా కూడా ఆమె పనిచేశారు.గిరిజా వ్యాస్ మృతి పట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ గిరిజా వ్యాస్ మృతికి సంతాపం తెలిపారు. “కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు డాక్టర్ గిరిజా వ్యాస్ మరణం మనందరికీ తీరని లోటు. ఆమె విద్య, రాజకీయాలు మరియు సామాజిక సేవ రంగానికి గొప్ప కృషి చేశారు. అటువంటి ప్రమాదంలో ఆయన అకాల మరణం మనందరికీ పెద్ద షాక్. ఆమో ఆత్మకు శాంతి కల్పించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను” అని పేర్కొన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ కూడా ఆమె మృతికి సంతాపం తెలిపారు.

## కిషన్ రెడ్డి ఏం మాట్లాడిన పట్టించుకోరు

- మొదటి పేజి తరువాయి
ఎందుకు రాలేదని బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు.

రాహుల్ గాంధీకి ముందు చూపునకు కుల గణనే నిదర్శనమన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు సమస్త కులాల అందరూ ఈ భారత భూమి బిడ్డలే కదా..? కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోదీ చెప్పాలి. కిషన్ రెడ్డి కి ఇష్టం లేదని వదిలేస్తారా? ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం. ముస్లింలు భారత దేశ పౌరులు కాదా..? కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా 'లాభం లేదు. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.' అని జగ్గారెడ్డి అన్నారు.

## చేసిన పెళ్ళికి.. మళ్ళీ పెళ్లి అన్నటుగా ఉంది

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి యాం కర్ శ్యామల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఇది “చేసిన పెళ్ళికి.. మళ్ళీ పెళ్లి” అన్నట్లుగా ఉందని ఆమె సెటైర్ వేశారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, ప్రజా సంక్షేమాన్ని
పూర్తిగా విస్మరించి, అడ్డగోలుగా దోచుకోవడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆమె మండిపడ్డారు.విశాఖపట్నంలో దాదాపు రూ.3,000 కోట్ల విలువ చేసే 60 ఎకరాల ప్రభుత్వ భూమిని, ఊరు పేరు లేని ఉర్సా అనే బినామీ కంపెనీకి ఎకరం 99 పైసల చొప్పున కట్టబెట్టారని శ్యామల ఆరోపించారు. ఈ భూ కేటాయింపు వ్యవహారంలో తెరవెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారని, దీనికి కర్త, కర్మ, క్రియ అంతా నారా లోకేశ్ అని ఆమె విమర్శించారు. ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఈ భూ కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలపడం దారుణమని, ఇది ప్రభుత్వ బరితెగింపునకు నిదర్శనమని ఆమె అన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా మనసు రాని ప్రభుత్వం, తమకు అనుకూలమైన కంపెనీకి వేల కోట్ల విలువైన భూమిని ఎలా కట్టబెడుతుందని ఆమె ప్రశ్నించారు. ఉర్సా కంపెనీపై ప్రభుత్వానికి ఎందుకింత ప్రేమ? అని శ్యామల నిలదీశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని శ్యామల విమర్శించారు. హామీల అమలును పక్కనపెట్టి, ఇసుక, మద్యం, ఫైబర్ నెట్, మైనింగ్, భూములు, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో అందినకాడికి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆమె ఆరోపించారు.. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, దోపిడీకే ప్రాధాన్యత ఇస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల ఆరోపించారు.

## మరో 2 ఏళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేస్తం

- మొదటి పేజి తరువాయి
ఆరు మృతదేహాల బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వ పరంగా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించామని తెలిపారు. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశామని క్లారిటీ ఇచ్చారు. ఆరు మృతదేహాల ఉన్న ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉందని.. రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో సహాయక చర్యలు ఆపేశామని తెలిపారు. ఎస్ఎల్బీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్పర్ట్స్ కమిటీ వేశామని చెప్పారు.

2026 మార్చి 31 వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వేగంగా కంప్లీట్ చేసి.. 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామన్నారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగిందన్నారు. 819 టీఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే బీఆర్ఎస్ పాలకులు చోద్యం చూశారని ధ్వజమెత్తారు. కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారని మండిపడ్డారు.

## పీవోకేలోకి చొరబడి కొట్టడమే కాదు.. మనం అక్కడే కూర్చుండిపోవాలి

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయటం కాదని, శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దాడులకు ప్రతిదాడులు చేయడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా భారత్ అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) విషయంలో ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను ఇస్లామాబాద్ ఖాళీ చేయిస్తోందన్న వార్తల నేపథ్యంలో ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. “పాకిస్తాన్ ఖాళీ చేస్తే, మనం వెళ్లి అక్కడ కూర్చోవాలి. అక్కడే ఉండిపోవాలి. ఈసారి చర్యలు తీసుకుంటే, ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ వేయాలి. అంతటితో ముగించాలి” అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కేవలం దాడులు చేసి వెనక్కి రావడం కాదని, పీవోకేలో స్థిరంగా ఉండాలని ఒవైసీ అభిప్రాయపడ్డారు.

పీవోకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంట్ తీర్మానం చేసిందని ఒవైసీ గుర్తు చేశారు. “బీజేపీ నేతలు 'ఘర్ మే ఘుస్ కే మారేంగే' (ఇంట్లోకి చొరబడి కొడతాం) అంటారు. నేను 'ఘర్ మే ఘుస్
కే బైఠ్ జావో' (ఇంట్లోకి చొరబడి కూర్చోండి) అంటున్నాను. ఈ ఉగ్రవాదానికి ఇక ముగింపు పలకాలి” అని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లతో పాటు ముంబై 26/11, పుల్వామా, ఉరి, పఠాన్‌కోట్, రియాసీ దాడులను ప్రస్తావిస్తూ, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని ఇక ఆపాలని అన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చెబుతున్నాయని అన్నారు.

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రసంగించనున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై ఈ సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఆచార్యులతో పాటు వివిధ దేశాల
నిపుణులు పాల్గొంటారు. భారతదేశ ప్రగతి ప్రస్థానం, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి నమూనాపై కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను పంచుకోనున్నారు. యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటైన ఈ ఫోరమ్, భారతదేశ పురోగతిని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తుంది. కేటీఆర్ అనుభవాలు అంతర్జాతీయ నిపుణులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఫోరమ్ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

“పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు” అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. “ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. “ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది” అని ఆయన హెచ్చరించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి.

- అసంఘటిత కార్మిక వర్గాల వేతనాలు పెంచాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,** మణుగూరు ఐఎఫ్టియు ఏరియా కమిటీ ఆధ్వర్యం లో ఐఎఫ్టియు ఆఫీసు, సోలార్ ప్లాంట్ వద్ద 139 వ మేడే ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు ఐ ఎఫ్ టు యు జెండాను ఐఎఫ్టియు జిల్లా నాయకుడు అరిపినేని కృష్ణ ఆవిష్కరించారు శివలింగాపురం సోలార్ ప్లాంట్ వద్ద ఐఎఫ్టియు కార్మిక సంఘ నాయకుడు చెల్లా కాంతారావు మే డే జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు ఏ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎఫ్ టు యు జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు ప్రసంగించారు ముందుగా మేడే అమరవీరులకు సంతాపాన్ని తెలియజేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలి, సోలార్ కాంట్రాక్ట్ కార్మికుల్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలి, అసంఘటితతరంగా కార్మికులకు సింగరేణి బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమి స్కిల్ వర్కర్లుగా గుర్తించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి వేతనాలు అమలు చేయాలి జాతీయ పండుగ సెలవులను సెలవలను కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింప చేయాలి, సింగరేణిలో లాభాల బోనస్ను పర్మినెంట్ కార్మికులతో సమంగా వర్తింప చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కేస్ ఎస్పీ కార్మికులు సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు, సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు,, భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు, కొరియర్ బాయ్స్ ఆటో డ్రైవర్ సంఘం నాయకులు పి వై ఎల్ సాధన పల్లి రవి, వై సంజీవ రావు, పెనుగొండ నాగార్జున,వెంకటేశ్వర్లు, తుపాకీ రాములు, చంద్రం దేవేందర్ చల్ల కాంతారావు, నల్ల రమేష్, యు శివరామకృష్ణ, జి నాగేశ్వరరావు, కే గురుమూర్తి, జగదీష్ కే ఈశ్వర్ రావు, శ్రీనివాస్ కె రాజేష్ మురళి శ్రీను పి రాజయ్య డి రమేష్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**సీకే న్యూస్ వేములపల్లి మే 01:**సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక సంఘాలను ఐక్యం చేసి కార్మికుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని ప్రతి ఒక్క కార్మికునికి న్యాయం జరిగేలా ఏఐటియుసి పనిచేస్తుందని అన్నారు ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ ఈరోజు పనిలో వేతనంలో సమానంగా ఉండాలని కోరుతూ మేడే కార్యక్రమంలో కార్మిక కర్షకులు అందరూ ఏకమవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకునే ప్రతి పథకం కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ పథకాలను కార్మికుల కోసం కేటాయించాలని సిపిఐ పార్టీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి, వెంకట్రెడ్డి, జెల్లల శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, మున్నయ్య,జడ భీమయ్య,బోస్క పరమేష్,పుట్టల కృష్ణయ్య,గుడుగుంట్ల బిక్షం,పెదపంగ లచ్చయ్య ,మాతంగి సత్యం,పెదపంగ ఆనందం,కత్తుల బిక్షం,రాజు ,ధనమ్మ,రాములమ్మ,ఝాన్సీ,హేమలత,గురమ్మ తదితరులు పాలుగొన్నారు

# చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 01,** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యుల తో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సీ ఎస్ ఈ బి) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

# వలిగొండ మండలం పలు గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ.



- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం.
- మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.
- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 1.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

కెర్చుపల్లి , మొగిలి పాక, వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్ వెంకటేశం ,పబ్బు ఎల్లయ్య,ఉక్కుర్తి స్వామి,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో కేర్చుపల్లి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు,మొగిలిపాక గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, వెల్వర్తి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'.

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'.
- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి.
- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'.
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధులు.
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కై సమైక్యంగా పోరాడుదాం

- మే డే సందర్భంగా కె రంగారెడ్డి పిలుపు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,** కార్మిక హక్కులకు సమైక్యంగా పోరాడుదామని భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం మరియు అదే కాలనీ సెంటర్లో జరిగినవి ఉత్సవాల్లో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కే రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టాక పచ్చి కార్మిక వ్యతిరేక ఫాస్టెస్ట్ విధానాన్ని అనుసరిస్తుందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోళ్లలే పేరిట తీసుకువచ్చి పని భారం పెంచిందని జీతాలు తగ్గించిందని సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తున్నారని రంగారెడ్డి విమర్శించారు ఇట్టి వివాదాలను కార్మిక వర్గం సమైక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో అనేక సమస్యలపై వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటి అమలు సరిగ్గా పట్టించుకోవడం లేదని అవన్నీ వాగ్దానాలు అమలు చేయమని. అమరకై కార్మిక ,కర్షక లు పోరాటం చేయాలని రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కే కల్పన, డివిజన్ నాయకుడు మునిగేలా శివ ప్రశాంత్, దాసరి సాయి, భాస్కర్, సుక్కన్న, సుజాత శారద ,బుజ్జక్క మహేశ్వరి, సత్యవతి చారి, శ్రీను. తదితరులు పాల్గొన్నారు.



# పదిలో ప్రతిభలు, పొలంపల్లి బాలికలు







**మే 01 (సి కె న్యూస్) చేగుంట:**రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదవ తరగతి విద్యార్థుల ఫలితాలలో భాగంగా చేగుంట మోడల్ స్కూల్ లో ప్రభుత్వ పాఠశాలలో చేగుంట మండల్ పొలంపల్లి గ్రామానికి చెందిన బాలికలు విజయం సాధించారు, మండల, టాపర్లలో 3,వ స్థానంలో కాగ భూవనేశ్వరీ, పొలంపల్లి లో ప్రథమ స్థానం 600 గాను 568 మార్కులు సాధించారు, ద్వితీయ స్థానం, చౌడం వర్ష, 600 గాను 548 మార్కులు సాధించారు, తృతీయ స్థానం, కొండి అక్షర, 600 గాను 518 మార్కులు సాధించారు, ఈ ముగురు బాలికలు ఒకే పాఠశాలకు చెందిన వారు మరియు ఒకే గ్రామానికి చెందిన విద్యార్థురాలు, ఒక గ్రామనికి చెందిన వారు ఉత్తీర్ణత సాధించడంతో వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరిచారు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ మేము, పెద నిరుపేదల కుటుంబాలకు చెందిన వారి మైనపటికి, ఎంతగానో గర్వ పడుతున్నాను, ఇంక, వారు పై చదువులు చదివి అనుకున స్థాయికి ఎదిగి నప్పుడు సంతోషంగా ఉంటాము మరియు ఇది వారికి తొలి మెట్టు,ఇలాంటి మెట్లు ఎన్నో అన్నిటినీ అదిగమించినపుడే, వారు అనుకున్నది సాధించినపుడు, హ్యాపీగా ఉంటాము అన్నారు, అలానే మా పిల్లలు, మా గ్రామానికి మా మండలానికి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు,

# రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి..

- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి..
- ప్రతినెల మొదటి మరియు మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి..
- నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి..
- ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్...
- పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి...
- త్రాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి.
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు మరియు మే కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు, రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం మరియు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. తద్వారా బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణం కచ్చితంగా ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఫామ్ పౌండ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ వివరాలను జల్ సెం చెయ్ జెన్ భాగీ దారి పథకంలో భాగంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ప్రతినెల మొదటి మరియు మూడవ శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. వ్యర్థ నిర్వహణలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు ఇల్లందు, చుంచుపల్లి, అశ్వరావుపేట మరియు మణుగూరులో స్థాపనకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతను పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేపట్టాలని ఆదేశించారు.

2025-26 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పడుతున్న ఫామ్ పౌండ్స్, రోడ్డు ఫార్మేషన్, ట్రంచ్ వర్కులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మీ చివరి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులకు తయారీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

2025-26 వన మహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వనమాత్సవాంలో భాగంగా చింత, రాగి, సుబాబులు, వెలగా, సిస్సు మరియు ఔషధ మొక్కలైన ఇప్ప, కరక్కాయ, తులసి, మొక్కలను నాటాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ఏర్పాటుచేసి విద్యార్థులు విత్తనాలు సేకరించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా కార్పొరేషన్లలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. పరిశీలించిన పూర్తి చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫామ్ 6,7 మరియు 8 లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పేదలలో బహు పేద లకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబితాలో పేరు రానటువంటి పేదవారు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొందుపరచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అనసూయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, భూగర్భ జల అభివృద్ధి శాఖ ఎ డి రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల విజయ్ బీఎస్పీ లో చేరడం శుభపరిణామం.

- బీఎస్పీ భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అనుసరిస్తుంది.
- రాజ్యాంగ పరిధిలో బ్యాలెట్ రాజకీయాలతో బహుజన రాజ్యాధికార సాధనకై గుర్రాల విజయ్ కృషి చేస్తాడు.
- గుర్రాల విజయ్ కుటుంబాలకు బీఎస్పీ పార్టీ అండగా ఉంటుంది.
- తడికల శివ కుమార్ బీఎస్పీ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,** చర్ల మండల కేంద్రం లోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం గురువారం చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ సమక్షంలో గుర్రాల విజయ్ పార్టీ లో చేరడం జరిగింది.ముందుగా తడికల శివకుమార్ గుర్రాల విజయ్ కి బీఎస్పీ పార్టీ కండువా కప్పి విజయ్ నీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గుర్రాల విజయ్ బీఎస్పీలోకి రావడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. బి ఎస్ పి ప్రజాస్వామ్యయుతంగా పనిచేస్తుందని భారత రాజ్యాంగాన్ని అత్యంత పకడ్బందీగా అనుసరిస్తుందని తెలిపారు. బ్యాలెట్ రాజకీయాల ద్వారా బహుజన జాతులకు అధికారం తీసుకురావచ్చు అని నమ్మి బహుజన ఉద్యమంలో భాగస్వామ్యం అవుతున్న విజయ్ కి బీఎస్పీ సగర్వంగా స్వాగతం పలుకుతుందని తెలిపారు. సామాజిక పరివర్తన ఉద్యమనికి తను చేసే కృషి తోడ్పడుతుందని అన్నారు. పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి బీఎస్పీ లోకి వచ్చినందుకు విజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ విజయ్ కుటుంబానికి నిరంతరం అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, చర్ల మండల బీఎస్పీ ఉపాధ్యక్షులు చెన్న0 మోహన్, చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేష్,పార్టీ మండల నాయకులు అయినవోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాక గ్రామంలో, జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ.

- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం మండల పార్టీ నాయకుల సమక్షంలో,
- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 1.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

కెర్చుపల్లి , మొగిలి పాక, వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల మరియు మొగిలి పాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, ముద్దసాని రఘుపతి రెడ్డి ముద్దసాని జయసింహారెడ్డి యాస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య మొగిలిపాక నరసింహా నరేందర్ చారి నిషాకారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు మర్ల మచ్చగిరి, ఎం స్వామి మచ్చ ఏడుకొండలు జడిగే నరసింహా మొగిలి పాక హైదర్ లాల్ మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేటి మాధవరెడ్డి 76 వ జయంతి సందర్భంగా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తెలంగాణ పులిబిడ్డ భువనగిరి నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆత్మకూరు మెయిన్ రోడ్డులో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు గారు మరియు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి తిమ్మాపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురెల్లి నర్సిరెడ్డి చాడ మాజీ సర్పంచ్ సుదర్శన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 01,**పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనాకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

**అన్నదానమునకు విరాళములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అన్నదానం నిమిత్తం హయ్యలగిరి వెంకటప్రసాద్, చర్లకు చెందిన అమ్మవారి భక్తులు రూ. 10,116/- లను విరాళముగా అందచేసినారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

## ఎండిఓ కు వినతిపత్రం అందజేత.

గ్రామంలో వీధిలైట్లు సమస్యను తీర్చాలి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 1.** యాదాద్రి భువనగిరి జిల్లా ములిగొండ మండల పరిధిలోని వలిగొండ మండల పరిషత్ అధికారి గారికి లింగరాజు పల్లి గ్రామంలో వీధిలైట్ల సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గంగాధరి ఆశయ గంధమల్ల గోపాలు గంగ దారి లింగస్వామి గంగాధరి వెంకటేశం లింగస్వామి గంగ దారి రాజు గోపగోని వెంకటేశ శీను గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు..

## పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా?

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# కులగణన బీసీల ఆశల దీపం



**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**

**కులగణనకు మద్దతుగా పాలాభిషేకం.**

**సి కె న్యూస్ ప్రతినిధి:**దేశవ్యాప్తంగా కులగణన చర్చ సాగుతున్న తరుణంలో, బీజేపీ ఖమ్మం జిల్లా నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కులగణన అనేది సామాజిక న్యాయానికి బీజం వేయగలిగే చారిత్రక ప్రక్రియ అని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు.

ఖమ్మం జడ్పీ కార్యాలయంలో బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బీసీ వర్గాల సంక్షేమానికి మోదీ తీసుకుంటున్న చొరవను కొనియాడారు.

ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇది బడుగు, బలహీన వర్గాలకి న్యాయం జరిగే దిశగా ఒక కీలక అడుగు. బీసీల శాస్త్రీయ గణాంకాలు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాల అమలులో వారికి నష్టమవుతోంది. కులగణన వచ్చి, ఈ లోటు తొలగిపోతుంది," అని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌పై తీవ్ర వ్యాఖ్యలు:**

కులగణనను తమ ఘనతగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, కానీ వారే గత యూపీఏ పాలనలో దీన్ని ఎందుకు చేపట్టలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. "కేవలం ఓట్లు దక్కించుకోవడానికే ముస్లింలను బీసీలుగా చేర్చే కుట్రలకు కాంగ్రెస్ పాల్పడుతోంది. బీసీల హక్కుల కోసం నిజంగా పోరాడేది బీజేపీ మాత్రమే," అని విమర్శించారు.

**నినాదాలతో మార్మోగిన వేదిక:**

ఈ కార్యక్రమంలో "మోడీ జిందాబాద్", "కులగణన వర్ధిల్లాలి", "బీసీలకు న్యాయం జరగాలి" వంటి నినాదాలతో వేదిక మార్మోగింది. నేతలు మోదీ పాలనను ప్రశంసిస్తూ, బీజేపీనే బీసీల కోసం పనిచేస్తున్న పార్టీ అని చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ.రమేష్, శీలం పాపారావు, జ్వాల నరసింహారావు, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, మందడపు సరస్వతి, రుద్ర ప్రదీప్, పమ్మి అనిత, రీగన ప్రతాప్, వీరెల్లి రాజేష్ గౌడ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, యుగంధర్ వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పోరాటమే మే డే.

-సిపిఐ నాయకులు అయోధ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మే 01, మణుగూరు మండల పట్టణ ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మేడే 139 వ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్మిక సంఘం బొగ్గు ముఠా కార్యాలయం నిర్వహించి సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరం ముందు కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తూ 18 గంటల పని విధానం అమలు చేసేవారని ,కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా మార్చేవారని కనీసం తమ భార్య పిల్లల్ని చూసుకునే భాగ్యం కూడా లేకుండా చేసేవారని ఈ విధానాలను నిరసిస్తూ కార్మికులు ఐక్యంగా అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేశారని అనేకమంది ఈ ఆందోళనలో కాల్పుల్లో గాయపడి మరణించారనీ మరణించి నటువంటి అమరవీరుల రక్తంతో ఏర్పడిందే ఈ ఎర్ర జెండా అని అందుకు నిరసనమే మేడే అని అన్నారు. అందుకు దిగివచ్చిన ప్రభుత్వం కార్మికుల పని గంటలు ,డిమాండ్ల ను ప్రభుత్వం అంగీకరించడం జరిగిందని. నాటినుండి మేడే మొదటిరోజు ను కార్మిక దినంగా ప్రపంచ కార్మికుల పండుగగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, నియోజకవర్గ నాయకులు పుల్లారెడ్డి ,మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ ,సోందే కుటుంబరావు ,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ,వై రామ్ గోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ,మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల ,కోడిమల సుజాత, మాజీ ఎంపిటిసిలు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో, జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ.

- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం మండల పార్టీ నాయకుల సమక్షంలో,
- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

కెర్చుపల్లి , మొగిలి పాక, వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల మరియు మొగిలి పాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, ముద్దసాని రఘుపతి రెడ్డి ముద్దసాని జయసింహారెడ్డి యాస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య మొగిలిపాక నరసింహ నరేందర్ చారి నిషాకారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు మర్ల మచ్చగిరి, ఎం స్వామి మచ్చ ఏడుకొండలు జడిగే నరసింహ మొగిలి పాక హైదర్ లాల్ మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ రమేష్ ప్రజా సాక్షి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరోపుట్టినరోజు ఎంతో ఘనంగా పిఎస్ గార్డెన్ లో జరుపుకున్నారు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ప్రజా సాక్షి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మచ్చ రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో గురువారం సర్వేపల్లి గ్రామానికి చెందిన మచ్చ రమేష్ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జర్నలిస్టులు మేడి శ్రీనివాస్ ఎస్.కె అజీజ్ మేడి స్వామి మౌర్య రాచమల్ల రాజు యాట మల్లేష్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వెల్వర్తి గ్రామంలో, జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ.

ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం.

మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.

భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు,ఉక్కుర్తి స్వామి,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఎక్స్ ఎంపీటీసీ ఎడవెల్లి యాదగిరి సత్తమ్మ, బత్తేపు అంజయ్య కలుకూరి చంద్రయ్య చెవ్వ నాగరాజు హరికృష్ణ ఉపేందర్ సైదులు సీనియర్ నాయకులు, విక్రమ్ వెంకటేశం సిహెచ్ ఎల్లయ్య బూడిద బిక్షం ఉపేందర్ పిట్టల గణేష్ శివ వెంకటేశం ఎడవల్లి నరసింహ ఎడవల్లి మల్లేశం పిట్టల లక్ష్మయ్య మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే 1 (2025):
ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పత్తి మార్కెట్ ప్రాంగణంలో బీఆర్ టి యూ దడ్వాయి సంఘ ఆధ్వర్యంలో మరియు శ్రీ శ్రీ సర్కిల్ నందు బీఆర్ టి యూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, గుండాల కృష్ణ, కూరాకుల నాగభూషణం, బిరెడ్డి నాగచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ మార్కెట్ వద్ద మేడే జెండా ఆవిష్కరించగా శ్రీ శ్రీ సర్కిల్ నందు బిరెడ్డి నాగ చంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ "మే డే అనేది మదర్స్ డే, ఫాదర్స్ డేలాగా ఒకరోజు జరుపుకునే సంబరంగా కాదు. ఇది శ్రమికుల పోరాట చరిత్రను గుర్తుచేసే ఉద్యమ దినం. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం మొదలైన దీక్షా పర్వం. చికాగో నగరంలో జరిగిన చారిత్రాత్మక సంఘటనల వల్లే ఈ రోజు 24 గంటలలో 8 గంటలు మాత్రమే పని చేయాలన్న న్యాయం కార్మికులకు లభించింది," "కార్మికుల శ్రమ లేకుండా ఏ నిర్మాణం ఉండదు, కార్మికుల కష్టానికి వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు దానిమీద దృష్టి పెట్టకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచినటువంటి కార్మికుల కూలి పెంపు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు ,శ్రమను గౌరవించని సమాజానికి భవిష్యత్తు ఉండదు! ఈ మేడే రోజున, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం లో ఖమ్మం అభివృద్ధి యాత్రను మనం గర్వంగా గుర్తు చేసుకోవాలి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ తెలంగాణకు కొత్త దిక్సూచి చూపించారు. ఆ దిశగా పువ్వాడ అజయ్ ఖమ్మంలో ప్రతి మూలలో అభివృద్ధిని చేకూర్చారు ం అద్భుత రోడ్లు, ఆధునిక పార్కులు, నూతన మార్కెట్లు, పక్కా డ్రైనేజీ సదుపాయాలు! ఇది కేవలం పాలకుల శక్తితో కాదు, కార్మికుల శ్రమతోనే సాధ్యమైంది.
ఈ రోజు ఆ శ్రమకు జోహార్లు పలుకుదాం!"


**గుండాల కృష్ణ సందేశం:**
"మేడే – శ్రమికుల గర్వదినం!
ఈరోజు కేవలం ఓ జండాను ఆవిష్కరించడం కాదు%ొ%
అది శ్రమకు ఇచ్చే గౌరవానికి ప్రతీక. ఖమ్మం మార్కెట్ చరిత్రలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి దక్కుతుంది దశాబ్దాలుగా దడవాయి కార్మికులు ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యకు తెరదీస్తూ పెద్ద ఎత్తున లైసెన్సులు మంజూరు చేయించి దడవాయిలకు గుర్తింపు, భద్రత కల్పిస్తూ, జీవనోపాధికి భరోసా ఇచ్చిన నాయకత్వం అజయ్ కుమార్ గారి పాలనలోనే కనిపించింది.
అంతేకాకుండా, మార్కెట్ కమిషన్ దారులు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యకు పరిష్కారం చూపించిన ఘనత కూడా ఆయనదే. ఆధారాల తక్కువ కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోయిన ఈ వ్యవస్థలో, ప్రభుత్వం పరంగా సమన్వయం చేసి, కమిషన్ దారులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయించడం పువ్వాడ విజ్ఞతకు నిలువెత్తు నిదర్శనం. శ్రమను గౌరవించి, అభివృద్ధిని జరుపుకుందాం, రాబోయే రోజుల్లో కార్మిక రంగాన్ని మరింత బలోపేతం చేయటానికి మా సహకారం మీకు ఎప్పుడు ఉంటుంది అని మేడే శుభాకాంక్షలు తెలియజేసారు

కూరాకుల నాగభూషణం సందేశం: "మానవ చరిత్రలో శ్రమకంటే గొప్ప శక్తి లేదు! ఈ మేడే రోజున మనం గుర్తించాల్సింది – శ్రమికుల విజయగాథ. ఖమ్మం నగరం అభివృద్ధి చెందింది ఎందుకంటే ప్రభుత్వం లక్ష్యం పెట్టింది, కార్మికులు లక్ష్యం సాధించారు. కెసిఆర్ కలలు, పువ్వాడ అజయ్ కృషి, కార్మికుల శ్రమ %–% ఈ మూడు కలిసి ఖమ్మాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపాయి. ఈరోజు మన బాధ్యత %–% కార్మికులకు గౌరవం, హక్కులకు రక్షణ, మరియు శ్రమకు పూజ!"

**బిరెడ్డి నాగచంద్ర రెడ్డి సందేశం:**
"శ్రమ ఒక పవిత్ర యజ్ఞం. మేడే ం ఆ యజ్ఞానికి నివాళి. ఈ రోజున ఖమ్మం అభివృద్ధిని మనం చూసి గర్వపడాలి. కెసిఆర్ గారి నాయకత్వంలో పటిష్ట ప్రణాళికలు రూపుదిద్దుకున్నా, వాటిని భూమిపై నిలిపింది కార్మికుల శ్రమ. పువ్వాడ అజయ్ దృష్టితో ఖమ్మం మెరుగైన నగరంగా రూపాంతరం చెందింది %–% శుభ్రమైన రోడ్లు, విస్తృత పార్కులు, నగరానికి కొత్త రూపం. ఈ రోజు మనం ఓ మాట చెబుదాం ంకార్మికుడికి గౌరవమే అభివృద్ధికి బాట అని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్థానిక 29వ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర అప్పారావు, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి ,కూరాకుల వల్లరాజు, పసుమర్తి రాంమోహన్ ,తోట వీరభద్రం, రుద్ర గాని ఉపేందర్, మొక్కల రాజేష్, డోన్ వాన్ రవి,మాజీ కౌన్సిలర్లు మెంతుల శ్రీశైలం, కొప్పెర నరసింహారావు , పాలడుగు పాపారావు,దడాల రఘు, వంగాల వెంకట్, మాటూరు లక్ష్మీనారాయణ, దడ్వాయి సంఘ నాయకులు మోటే కుమార్, ముత్యబోయిన లక్ష్మీనారాయణ, నూకల వెంకటరమణ, నగర ప్రచార కార్యదర్శి సఖీన,బీఆర్ టి యూ ఆటో యూనియన్ నాయకులు సత్తార్ మియా,పత్తిపాక రమేష్, 31 వ డివిజన్ అధ్యక్షుడు దండగుల రాంబాబు ,భోజట్ల రామ్మోహన్, దరిపల్లి శ్రీనివాస్ అబ్బాస్ ,వాంకుడు సురేష్, వీరేందర్, అశోక్, ఉస్మాన్, హెచ్చు ప్రసాద్, అరెంపుల వీరభద్రం, నారమళ్ళ వెంకన్న, చిలుమూరు కోటి,బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, షేక్ మదర్, మేడబోయిన పెద్ద మల్లేష్, ఉపేంద్ర చారి, నాగేంద్రబాబు, గెలమయ్య ఇంటి మాధవి,మాతంగి అనిల్, సాగర్, భాశెట్టి పని కృష్ణ, అద్దంకి శివ, పఠాన్ నన్నే, వడ్డే వినోద్, బైరుమళ్ళ మధు, కట్ల రవి, బాసాని వెంకన్న, ధారావత్ నరేష్, పిల్లిగుండ్ల సతీష్, కందుల నాగరాజు, బి రెడ్డి ప్రకాష్, భాష పొంగు వెంకటేశ్వర్లు, వీరేందర్, కూచిపూడి కిషోర్, %న%డోన్మాన్ శ్రీను, నరాల సాయి, భరత్ , వెంకట్, ఎల్లయ్య, ఉపేందర్, రాము, వీరభద్రం, ఆలస్యం చిన్న రవి ,రామకృష్ణ, కిట్టు, సతీష్, ప్రవీణం, కోటి, రాజు, ఆటో కార్మిక నాయకులు ఎస్కే ఖలీల్, విజయ్, శ్రీను, చారి, బన్ను, మహేష్, సాయి, నాగరాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సయ్యద్ సాధిక్ అలి దంపతులు ...

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం మే 01..ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో నూతన వధూవరులు రంగారెడ్డి శిరీష రెడ్డి ల వివాహ మహోత్సవ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు (ఫౌండర్ ) సయ్యద్ సాధిక్ అలీ దంపతులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ %ాణ%. కృష్ణారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# కేర్చుపల్లి గ్రామంలో,జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ.

- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం.
- మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.
- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.




సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

కెర్చుపల్లి , గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం ,,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో కేర్చుపల్లి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, ఏనుగు జంగారెడ్డి యువత అధ్యక్షులు లోడె శ్రీకాంత్ , కళ్యాణ్ వెంకటేష్ యూత్ ఉపాధ్యక్షులు, పొన్నగంటి బాలరాజు చిమ్మడాల పెంటయ్య కందల సత్తిరెడ్డి జక్క సుదర్శన్ రెడ్డి కళ్లెం అచ్చిరెడ్డి కళ్లెం సత్తయ్య కళ్లెం ఉపేందర్ వల్లమాల అమరేందర్ దయ్యాల ఐలయ్య దయ్యాల కిష్టయ్య మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు...

అల్లాడి జయరాజ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ,మే 01, స్థానిక ఏఎంసీ కాలనీ నందు దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సమావేశ ఉద్దేశించి దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజ్ మాట్లాడుతూ.... ప్రజా పాలనలో ప్రజాసమస్యలు పట్టించుకునే ప్రజా ప్రతినిధులే కరువయ్యారని, ప్రజల సమస్య ను ప్రజా ప్రతినిధులకు పదిసార్లు చెప్పిన పట్టించుకు పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వ విదానాలతోనే ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, గత ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశతో ఉన్న ప్రజలకు నిరాశ కనిపిస్తుందని అన్నారు. పేద ప్రజల సమస్యల పై మాట్లాడదామంటే ఎవరిని దగ్గరికి రానిచ్చే పరిస్థితి ప్రజా ప్రతినిధుల వద్ద అధికారులు ప్రజాప్రతినిధుల వద్ద చిత్తశుద్ధి లేదని, ప్రజా సమస్యలు ఎక్కడ తీరుతున్నాయని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా మారిందని, గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామని ఇచ్చి మాట తప్పారని అన్నారు. భద్రాచలం పార్లమెంట్ సభ్యులు ఎంపీ గారు ఉన్నారా లేరా అనుమానం కలుగుతుందని, ఎమ్మెల్యే ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని, మా ,మన ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలని నిరుపేదలైన వారికి చేయూతనియ్యాలని ఈయన అన్నారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ సమావేశం లో దళిత ప్రజా సంఘం నాయకులు రాజు, కనక రాజు, కొంగా దిలీప్, సాగర్, శ్రీను, శాంతి రాజు,యేసు, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కళావతి బాయి ఆరోగ్య సమాచారం తెలుసుకున్న అర్పివి ఫౌండర్ సాధిక్ అలి..

- నేనున్నానంటూ... అభయ మిచ్చిన సయ్యద్ సాధిక్ అలి..




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం మే 01..:** ఖమ్మం రూరల్ మండలంకు చెందిన కళావతి భాయ్... కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.. ఈ నేపథ్యంలో కళావతి భాయి కుటుంబ సభ్యులు...రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి దృష్టికి తీసుకెళ్లగా ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు.. అనంతరం.. మెరుగైన వైద్యం కోసం మమత వైద్యశాలలో చేరారు.ఆరోగ్య సమాచారాలను ఆమె కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని అడిగి తెలుసు కున్నారు.. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ఆయన మనో ధైర్యాన్నికల్పించారు. పరామర్శించిన వారిలో ఆర్పీవి నేలకొండపల్లి అధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు..

## కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో బాంబు పేలి కలవల నరేష్ మృతి వారి కుటుంబాన్ని పరామర్శించిన

- భువనగిరి మాజీ పార్లమెంటుసబులుబీజేపీనాయకులు బుర నర్సయ్య గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో బాంబు పేలుడు దాటికి ఒక భవనం కుప్పకూలి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కలవల నరేష్ మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి నాయకులు బూర నర్సయ్య గౌడ్ గారు వారి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ గారు మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ గారు మండల్ అధ్యక్షులు గజరాజ్ కాశినాద్ పద్మటి జగన్ మహెూన్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమారుస్వామి బీజేపీ సీనాయర్ నాయకులు బొట్టు అబ్బయ్య బొబ్బల ఇంద్రారెడ్డి పెళ ప్రశాంత్ లోడి వెంకట్య గండం స్వామి లోడి మహేష్ ఎలమింటి రమేష్ కొత్త భాస్కర్ రెడ్డి తీర్మల్ రెడ్డి పనాల చెంద్రశకరరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాలొగొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
ఆత్మకూర్(ఎం) మే 1 ప్రపంచం కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా 139వ మేడే వేడుకలు పల్లెర్ల గ్రామంలో సిపిఐ, సిపిఎం భావన నిర్మాణ కార్మిక సంఘం హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించి కార్మికులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇండ్ల స్థలాలు, భూములు పంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి అంబోజు రాములు సిపిఎం కార్యదర్శి గుణవేణి స్వామి భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జన్నపాల శేఖర్ హమాలీ సంఘం అధ్యక్షులు శ్రీహరి కమ్యూనిస్ట్ నాయకులు, గోపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి యాదిరెడ్డి,లింగారెడ్డి దుర్గాపతి నర్సయ్య, ఐలయ్య,రాంరెడ్డి,స్వామి ఎల్లయ్య కిష్టయ్య, గోపాల్ స్వామి భావన కార్మిక సంఘం కార్మికులు చంద్రయ్య,నర్సింహా స్వామి సాయిబాబా,రాజు,సతీష్ శంకర్ ఆనంద్ వెంకటయ్య, హమాలీ కార్మిక సంఘం కార్మికులు స్వామి,మహేష్,బాలయ్య కుమార్ ఐలయ్య చంద్రయ్య మచ్చగిరి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు

# అధిక పని గంటలు కార్మిక రక్తాన్ని పీల్చిపిప్పి చేయడమే.

**139 వ మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కొరకు ఉద్యమించాలి.**

**మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,**ములకలపల్లి మండలంలో మండల వ్యాప్తంగా 139 వ మేడే కార్యక్రమాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముకమామిడి,తిమ్మంపేట,కమలాపురం,చలమన్ నగర్,రాచ్చన్న గూడెం సెంటర్లలో మే డే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మేడే జెండాను కార్మిక సంఘ మరియు హమాలి సంఘ నాయకులు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమాలలో మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మరియు మాస్ లైన్ మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ..139 వ మే డే స్ఫూర్తిని తీసుకొని పని గంటల పెంపుదలను,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్సను తిప్పి కొట్టాలని,లివింగ్ వేతనాల సాధనకై,కనీస పెన్షన్ కై కార్మికులందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.1886 మే ఒకటి న పాలక వర్గాల దమనకాండలో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించింది.ఉరికొయ్యాలను సైతం లెక్క చేయ సాధించిన పోరాట ఫలితమే.8 గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చింది అని,చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలనీ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.నేడు యాంత్రికరణతో శ్రమికుడు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటలకు కూడా చేసిన సరిపోతుంది.కానీ పెట్టుబడుదారులు నేడు కార్మిక రక్తాన్ని మరింత పీల్చిపిప్పి చేసి,సంపద పోగు చేసుకోవడానికి 12 గంటలు పని పెంపుదల ముందుకు తీసుకొస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ లో పని గంటలు పెంపు ప్రతిపాదించారు.అధిక పనిగంటల తో శ్రమజీవుల రక్తాన్ని పీల్చి పిప్పి చేసే లక్ష్యం తప్ప మరొకటి కాదు.ఎనిమిది గంటల పనితోనే పరిశ్రమిక వేత్తలు గణనీయంగా అభివృద్ధి అయ్యారు.ప్రపంచంలోనే ఆదాని మూడవ స్థానానికి,దేశంలో అంబానీ అత్యంత సంపద గల వారిగా నిలిచారు.12 గంటల పనితో ఎంతో అభివృద్ధి కావాలనుకున్నారు,ఇప్పటికే 70 శాతం దేశ సంపద కేవలం 5 శాతం గల ధనికుల చేతుల్లో ఉందని,30 శాతం సంపద 95 శాతం గల ప్రజల చేతుల్లో ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి.ఈ స్థితిలో పని గంటలు పెంపను మేడే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.139 వ మేడే సందర్భంగా కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ రేషన్ కై,సమాన పనికి సమాన వేతనంకై,ఉద్యోగ సామాజిక భద్రతకై,జీవించడానికి సరిపడే లీవింగ్ వేతనానికై,పిఎఫ్ ఈఎస్ఐ మరియు సంక్షేమ బోర్డుకై పోరాడాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోరుతూ మే డే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు కార్మిక సంఘ మండల కార్యదర్శి శాస్త్ర శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,పుప్పాల నాగేశ్వరరావు,బండారు నాగేంద్రబాబు,పద్దం లక్ష్మణరావు హమాలీ సంఘ నాయకులు బత్తుల ఆంజనేయులు గడ్డిగుర్ల ఐలయ్య పార్టీ గ్రామ కమిటీ నాయకులు కీసరి బాబురావు కొండ్రు శ్రీను కీసరి గోపాలరావు కనితి వెంకటేశ్వర్లు కొర్సా రాంబాబు.మడకం ఎర్రన్న,కారం పందు,మడకం రవి,మడకం అది,సవాళ్ల శివ తిమ్మంపేట గ్రామ కమిటీ కార్యదర్శి చుక్కా వెంకన్న,సీనియర్ నాయకులు ఊటుకూరి జోగానందం,కోటోజి ఆదిలక్ష్మి, కదారి మంగమ్మ,గ్రామ నాయకులు పోతుగంటి లక్ష్మయ్య,చుక్కా శ్రీను,రాయల నారాయణ( నడిపోడు) లింగంపల్లి మధు, వనమా వరప్రసాద్, కోటోజి సుధాకర్, పుట్టతోగు గ్రామ కమిటీ కార్యదర్శి సున్నం కృష్ణ తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

- పహల్గామ్ ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలి
- రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి
- ఎల్ హెచ్ పీఎస్ వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితిల నిరసనలి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీలపై దాడి ఉగ్రవాదుల దాడితో సమానమైనదని, పహల్గామ్ లో అమాయక పౌరులను హతమార్చిన ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయలని అదే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రూపొందించిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితీ

నంగారా భేరీ, వీరనారీ మాతా సావిత్రీ బాయి పూలే ఆశయ సాధన సమితి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రకటించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితీ (ఎల్ హెచ్ పీఎస్)- నంగారాభేరీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు భద్రు నాయక్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితి భూక్యా ఉపేంద్ర బాయి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ ఎస్కే.నజీమా, వీరనారీమణుల ఆశయ సాధన సమితీ అధికార ప్రతినిధి త్రివేణి మాట్లాడుతూ.. మావోయిస్టులను హతమార్చేందుకుగాను కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని తన పౌరులపైనే పాశవికంగా ఉగ్రవాదుల వలే దాడులను దిగడం సమంజసం కాదని పేర్కొన్నారు. దేశీయ, పారిశ్రామిక వేత్తలను అటవీ సంపదను కట్టబెట్టేందుకే ఈ ఆపరేషన్ కగార్ ఉద్దేశంగా ఉందని ఆరోపించారు. ఈ ఆపరేషన్ తో అటవీ స్వరూపం, ఆదివాసీల అస్తిత్వం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉదంతం మన మానవత్వానికే మాయని మచ్చ వంటిదని అభివర్ణిస్తూ.. ఉగ్రవాదులు అక్కడ అంత స్వేచ్ఛగా సంచరిస్తూ.. పలువురి ప్రాణాలను హరించి అంతే స్వేచ్ఛగా వారు వెళ్లిపోవడం మన వైఫల్యమనని విమర్శించారు. కాశ్మీర్ వంటి సున్నిత ప్రదేశంలో కేంద్ర బలగాల మోహరింపు లేకపోవడం విస్మయం కలిగిస్తోందని, ఈ దుర్మార్గానికి ఒడిగ్టిన ఉగ్రవాదులను వెతికి పట్టుకుని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పేద ముస్లింల అభివృద్ధికి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ సవరణ చట్టం 2025ను తీసుకువచ్చామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు సంబంధించిన విషయంలో ముస్లిమేతరులకు చోటుకల్పించడం వక్ఫ్ భూముల అంశంలో కబ్జాలకు పాల్పడిన వారికి విదించే శిక్షను, జరిమానాను తగ్గించడం వెనుక దురుద్దేశ్యాలు స్పంష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ పహల్గామ్, వక్ఫ్ సవరణ చట్టం ఇలా పలు అంశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ.. అసలైన విషయాలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి దృష్టి మరలిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.విజయ , జిల్లా నాయకురాలు లలితా బాయి, జయమ్మ, జాన్సీ , ప్రమీల,సుభద్ర , రజియా, లక్ష్మి, సుధ , మేరీ, శ్రీదేవి, చందన, కవిత, శ్రీలత, రాణి, కోమలీ , సుజాత, సంధ్య, సరోజని, భవాని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలి




ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) మే 01,** స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో మే డే సందర్భంగా ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మే డే అంటేనే ఒక చరిత్రత్మక దినోత్సవం అని, పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పని వేళలు సమాన వేతనం ఉంటాయని, ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాలు పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని మహిళలకు పని ప్రదేశాలలో యాజమాన్యాలు భద్రతపరంగా బూట్లు, టోపీలు, హ్యాండ్ గ్లౌజులు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, తపాలా సిబ్బంది ,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవకుడిగా నగదు పురస్కారం అందుకున్న ఈ.బయ్యారం సీఐ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఈ. బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు ఉత్తమ సేవ అవార్డు గురువారం అందుకున్నారు. ఏజెన్సీ ఏరియా లో ఉత్తమ సేవలకు క్యాష్ రివార్డ్ అందుకున్నందుకు ఆనందంగా ఉందని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు . తన సేవలు గుర్తించి అవార్డు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో సరస్వతీ విద్యాలయం పూర్వ విద్యార్థుల హవా...



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
మంచి సంస్కారం ప్రతిభావంతమైన విద్యను అందించేందుకు సరస్వతీ విద్యాలయం ఎప్పుడు ముందుంటుందని పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు కొనియాడారు . ఇట్టి ఫలితాల్లో రంగ పరుశరాములు కూతురు రంగ సాత్విక(544) బాణాల రాజు కూతురు బాణాల చైత్ర (524) రచ్చ జ్ఞానేశ్వర్ కూతురు రచ్చ సిరి(510), చెరుకు మల్లేష్ కూతురు చెరుకు కార్తీక (507)జెన్నాయికోడే యుగేందర్ కూతురు జెన్నాయికోడే అఖిల(503) మార్కులు సాధించి తల్లితండ్రులకు అలాగే చదువు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య మరియు కరస్పాండెంట్ తౌర్ర విష్ణు శాలువాలతో సన్మానించి వారి యొక్క ఆనందాన్ని పంచుకున్నారు .

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు.

- "నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ"
- "పోలీస్ వారి సేవలు అభినందనీయం."
- "ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్."

**ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్**"మండలంలోని రామన్న గూడెం గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారూ.
ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ . ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ శాఖ వారీ ఆధ్వర్యంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజా శ్రేయస్సు కోసం. నిత్యం ప్రతిరోజు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ సేవలను అందిస్తూ కృషి చేయడం జరుగుతుంది.
రామన్నగూడెం గ్రామంలో సైడు కాలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి మేడం గారితో మాట్లాడి దగ్గరుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది.
గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరడంతో. గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి జరిగి నీరు వృధాగా పోతుంది. పక్కన సైడ్ కాల్వలు ఉండడంతో త్రాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో. సంబంధిత అధికారూలతో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా మరమ్మత్తు పనులు చేపట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామంలో సత్వర సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు.
వర్షాకాలం రావడంతో కరకట్ట కొట్టుకుపోయి గోదావరి వరద నీరు గ్రామాల్లోకి చేరి గ్రామం నీట మునుగుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో తమకు గోదారి ముప్పు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్య ను విన్నవించారు




కరకట్ట వల్ల గోదావరి ముప్పు గ్రామంలోకి వరద నీరు చేరడం గ్రామం నీట మునగడం. సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకొని వెళ్లి పోలీస్ శాఖ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు .
ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.
పనులు పూర్తి అయ్యేంతవరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు.
ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న పోలీస్ శాఖ సేవలు అభినందనీయమని ప్రజలు పోలీసుల సేవలను కొనియాడుతున్నారు.
గ్రామ సభలు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ గారికి గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.
ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 01,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ ఐదుగురికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం కు చెందిన కారం తులసి తన భర్త రామకృష్ణ ( చిన్న )రామకృష్ణ వ్యవసాయ కుటుంబం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అనే ప్రైవేట్ ఆర్గనైజేషన్ లో వాలంటరీగా పనిచేస్తున్నాడని వారి గ్రామ భూమి విషయంలో గ్రామ కులస్తులు సొందే ముద్ద రాజు కుటుంబానికి మరియు వారి కుటుంబానికి రెండు సంవత్సరాల నుండి తగాదాలు జరుగుచున్నవని ఇట్టి విషయంలో రెండు సార్లు గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి పరిష్కారం అనుకున్న గొడవలు ఆగలేదు. అని అట్టి భూమికి మమ్మల్ని దుమ్ముగూడెం తాసిల్దార్ వెళ్ళవద్దని చెప్పగా ఆ భూమి గురించి పట్టించుకోవడం మానేసినామని అయినప్పటికీని ముదిరాజు అతని కొడుకు రవీలు తన భర్త ఎక్కడ కనిపించిన భూమి మీకు కావాలా! మీ అంతు చూస్తామని ఎప్పటికైనా మిమ్మల్ని చంపుతామని చంపి తీరుతామంటూ భయపెట్టేవారని, మేము వారు కూడా మమ్మల్ని ఏమి చేస్తారో అని భయపడుతూనే ఉన్నాము ఈ క్రమంలో 2020 ఫిబ్రవరి 10న తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో తన భర్త తన కుమార్తెలతో కలిసి నిద్రపోతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు వచ్చి తన భర్త కాళ్లు చేతులు పట్టుకోగా మరో వ్యక్తి కత్తితో తన భర్తను గొంతు కోశాడని తనకు మేలుకొని అడ్డుకోబోగా తనను చంపడానికి ప్రయత్నం చేస్తూ కర్రతో తలపై కొట్టారని ఒక వ్యక్తి కత్తితో చేతి పైన గాయపరిచారని విడిపించుకుని ఇంటి బయటకు వచ్చి గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు వచ్చేసరికి వారు ముగ్గురు చుట్టూ తన ఇంటి చుట్టూ ఉన్న ముగ్గురు కలిసి పారిపోయారని తన భర్తను వెంటనే భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్కు తీసుకొని వెళుచుండగా మార్గమధ్యంలో చనిపోయాడని కచ్చితంగా సొందే ముదిరాజు అతని కొడుకు రవి లు మరియు ఇతరులు కలిసి హత్య చేశారని ఈ దారుణం వేరే వాళ్ళు చేసే అవకాశం లేదని ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం కు చెందిన సోందే రవి బాబు, సొందే ముద్ద రాజు, పెనుబల్లి భద్రయ్య, సొ%శీ%దే అర్జున్, పోడియం నాగేష్, పోడియం లచ్చు (లచ్చయ్య),పోడియం భద్రయ్యలు చెర్ల మండలం గుంపెనగూడం కు చెందిన పాయం సతీష్ లు గతంలో జరిగిన భూతగాదాలు దృష్టిలో పెట్టుకొని, సొంది రవిబాబు సోందే ముద్దు రాజులు కిరాయి రౌడీలను తీసుకొని వచ్చి వారికి అడ్వాన్సు ఇచ్చి వారి కుటుంబాన్ని చంపడాని కి ప్రయత్నం చేశారని అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు నడుస్తున్న క్రమంలో పోడియం భద్రయ్య పెనుబల్లి భద్రయ్య చనిపోయారని వారి పై కేసు కొత్తవేశారు.కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరము సొందే రవిబాబు, పోడియం నగేష్,పోడియం లచ్చు ( లచ్చయ్య) , సోందే ముద్దరాజు, పాయం సతీష్ ల పై నేరం రుజువు కాగా జీవిత ఖైదు మరియు నాలుగువేల రూపాయల జరిమానా అందరికీ విధిస్తూ తీర్పు చెప్పారు. సొందే అర్జున్ పై నేరము రుజువు కాలేదని కోర్టు భావించి నిర్దోషిగా విడుదల చేశారు. ప్రోసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసెక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదించగా, నోడల్ ఆఫీసర్ జి.ప్రవీణ్, లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఏ.తిరుపతి లు సహకరించారు

# సీనియర్ సిటిజన్ హెూమ్ భారత రాష్ట్రపతిచే వర్చువల్ గా ప్రారంభోత్సవం

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి** కశింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండిక్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా మే2వ తేది శుక్రవారం ప్రారంభిస్తారని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్దుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య తెలిపారు.
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మే 2, 2025న సీనియర్ సిటిజన్ల రోజును జరుపుకోవడానికి మరియు వారిని గౌరవించుకోవడానికి "ఏజింగ్ విత్ డిగ్నిటీ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ కార్యక్రము న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో గౌరవనీయ భారత రాష్ట్రపతి సమక్షంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జి.భీమవరంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండిక్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ యొక్క వర్చువల్ ప్రారంభోత్సవం మే 2, 2025న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల మధ్య న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ నుండి జరుగుతుందని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొంటారని తెలియజేసారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు.
- ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే జల్లెడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన రఘునాథపాలెం ఏపియం పై చర్యలకు ఆదేశం.
- రఘునాథపాలెం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/రఘునాథపాలెం, మే-01:**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, తాలు లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు ఆకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని, ధాన్యం శుభ్రపరిచే జల్లెడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాథపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.
తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
రైతులకు ఇబ్బందులు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.
ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.
ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్, అంజలి రైతులు, సంబంధిత అధికారులు తదితరులు వున్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యం లో మే డే వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)మే 01,**టేకులపల్లి మండల కేంద్రంలో 139వ మే డే వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ పాల్గొని ఏఐటీయూసీ ఎర్రజెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల ఐక్యత , మేడే వర్థిల్లాలని , సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే ఎన్నో హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్ , గూగులోత్ శ్రీను , వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, సతీష్, నరేందర్ , రాంబాబు , నరేష్ , మధు , సోనీ , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బ్రదర్ హుడ్ బైక్ జర్నీ యాత్ర ప్రారంభం




**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి** ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షులు ఆ కొండి పవన్ కుమార్ బుధవారం బ్రదర్ హుడ్ బైక్ జర్నీ యాత్రను స్థానిక ఎర్రమిల్లి వారి వీధిలోని హనుమాన్ మందిరం నుంచి ప్రారంభించారు. ఈ యాత్ర అమలాపురం నుండి లడక్ వరకు కొనసాగుతుంది. యాత్ర మొక్క ఉద్దేశం మొబైల్ ఎడిషన్ మరియు కోనసీమ టూరిజం గూర్చి ఈ యాత్రలో ప్రతి చోట విద్యార్థిని విద్యార్థులకు ఆ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం. యువతతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారికి నైపుణ్యాంశాలు మానసిక ఒత్తిడిని తట్టుకునే మార్గాలు సూచించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని పవన్ కుమార్ తెలిపారు. పవన్ కుమార్ యాత్రను స్థానికులందరూ అభినందిస్తూ క్షేమంగా వారి ప్రయాణం సాగాలని ఆకాంక్షించారు.

# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మే 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి
- మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుంది
- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- 2739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం
- పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు
- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే- 01:**వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.
పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.
మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.
అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.
అభ్యర్థులు %హ్ట్రజూం://అవవ్.ఌ.అఱఎ.అఅ% పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



